జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 1 | మే. 2025 | పేజీలు 7

# ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు

## సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ కమీషనర్



5 లో

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

4 లో

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

18 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



# ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం



సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.1070 కోట్ల ఆర్థిక సహాయం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

71 మంది లబ్ధిదారులకు రూ.23.33 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం

2 లో

కాంగ్రెస్ కమిటీలనే ఇందిరమ్మ కమిటీలుగా మార్చారు

ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలి

ఇండ్లు రాని లబ్ధిదారులు బచ్చోడు గ్రామ పంచాయితీకి తాళం వేసి నిరసన




6 లో

# వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేయాలి

వివరాలు 4లో



# పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ రెయిన్ స్కూల్ ప్రభంజనం

## డివిజన్‌లోనే ప్రథమ స్థానం, జిల్లాలో రెండో స్థానం

## వాచేపల్లి భువన శ్రీకి 584 మార్కులు

## 9మందికి పైగా 500 మార్కులు

## 100 శాతం విద్యార్థులు పాస్

**కూసుమంచి, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి) :** పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ రెయిన్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. డివిజన్ లోనే ప్రథమ స్థానం, జిల్లాలో రెండో స్థానం నిలిచి సత్తా చాటింది. మా నిబద్ధత నిదర్శనం మాటలతో కాదు. మా ప్రణాళికలతో నిలువుటద్దం చేతలతో అంటూ విజయ దుందుభి మోగించింది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులైనారు. వాచేపల్లి భువన శ్రీకి(గట్టుసింగారం) 584 మార్కులు సాధించింది. వరుసగా సీహెచ్ శ్రీజ 556(జీళ్ళచెరువు), వీ శిరీష 543 (గట్టసింగారం), గార్లపాటి శివాణి 541(చౌటపల్లి), ఎండీ అస్మ షాగుప్త 530(కూసుమంచి), ఎం కీర్తి 525(పోచారం), వీ చత్రపతి 523(కొత్త




తండా),బీ శ్యామ్ 515(చేగొమ్మ), పీ ఉదయ్ 501(మంగళితండా) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన దగ్గరనుంచి విజయాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ ఘనత సాధించడానికి కారణం విద్యా ప్రణాళిక,ఉత్తమ ఉపాధ్యాయ బృందమన్నారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన టాలెంట్ స్కూల్

## డివిజన్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్, ఎంఈఓ రాజేశ్వరరావు

**సత్తుపల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాలలో డివిజన్ ర్యాంకులు సాధించిన టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర రావు, విద్యార్థి చక్రపు సహస్ర 584/600 మార్కులు సాధించి సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ విద్యార్థి వాళ్ళ తండ్రి ఒక ఆటో డ్రైవర్. అదేవిధంగా 582 మార్క్స్ జలధాని తన్మయ్ శ్రీజ. ఈ విద్యార్థి వాళ్ళ తండ్రి జలదాని సూరిబాబు నోటరీ ఆఫీసులో చేస్తారు , అదేవిధంగా





వంట్ల సాయి తేజస్విని 573 మార్క్స్, షేక్ పర్వీన్ 572 మార్కులు సాధించడం జరిగింది. అదేవిధంగా 11 మంది విద్యార్థులకు 550 పైగా ఎక్కువ మార్కులు రావడం జరిగింది. 46 మంది విద్యార్థులలో 27 మంది విద్యార్థులకు 500 పైగా ఎక్కువ మార్కులు రావడం జరిగింది. అదేవిధంగా 100% ఉత్తీర్ణత కూడా సాధించడం జరిగింది డివిజన్ ర్యాంక్ లను సాధించిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వర్ రావు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రతి కుటుంబాన్ని అండగా ఉంటాం

## సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.1070 కోట్ల ఆర్థిక సహాయం

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## 71 మంది లబ్ధిదారులకు రూ.23.33 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రూ.1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 35 మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**కూసుమంచి, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం పాలేరులో పిల్లి ముఖేష్-శ్రావణి కుమార్తె పుష్పాలంకరణ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని చిన్నారి సిరి సాత్విక ను ఆశీర్వ దించారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,గజ్జి సూర్య నారాయణ,కతినేని వేణు, నాగిరెడ్డి రమేష్ రెడ్డి,భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 6 డివిజన్లో కమిషనర్ అభిషేక్ అగస్యం పర్యటించారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇవాళ నగరంలోని 6వ డివిజన్ పరిధిలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని అంగనవాడి కేంద్రాలను సందర్శించారు. కేంద్రాలలో పిల్లలకు అందుబాటులో ఉండాల్సిన మౌలిక వసతుల పరిస్థితులను సమీక్షించారు. అంగనవాడి కేంద్రాలలో నీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, పిల్లలకోసం శుభ్రతతో కూడిన వాతావరణం వంటి అవసరాలపై చర్చించి, ఏం ఏం సదుపాయాలు అవసరమో తెలుసుకున్నారు. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించి మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తర్వాత, డివిజన్ పరిధిలోని ఎన్ఎస్పి వాక్కువే సందర్శించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని . ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అందుబాటులో ఉండే విధంగా, యువతతోపాటు ప్రతి ఒక్కరు ఉపయోగించుకునేలా జిమ్ ఏర్పాటుపై ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అవసరమైన (ఎస్టిమేషన్లు) తయారు చేసి ఇవ్వమని అన్నారు.

## స్వర్గీయ భూషయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు



**కూసుమంచి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామానికి చెందిన దేవల భూషయ్య గుండెపోటుతో బుధవారం తెల్లవారి జామున మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కుసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు పెరిక సింగారం మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనం మధుసూదన్ రావు కందునూరు ఏడుకొండలు దేవల తిరుపయ్య భూషయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## 18 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో ఏప్రిల్ నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందుతున్న 18 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఏప్రిల్ నెలలో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న డాక్టర్ జి. పద్మావతి, ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కే. దమయంతి, ఈఈ ఆర్అండ్‌బీ సత్తుపల్లి కార్యాలయంలో అసిస్టెంట్ టెక్నికల్ అధికారిగా పని చేస్తున్న జి. వేంకటేశ్వర్‌రావు, వైద్యారోగ్య శాఖలో మంచుకొండ పిహెచ్సి నందు ల్యాబ్ టెక్నికల్ గ్రేడ్ 2 అధికారిగా పనిచేస్తున్న మహమ్మద్ ఖాజా మునీరుద్దిన్, పెద్దగోపతి పిహెచ్సి నందు ఎంపిహెచ్ఎస్ గా పనిచేస్తున్న పారుపల్లి సుజాత, వైరా ఏరియా ఆసుపత్రి నందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఏ.శ్యామ్ లాల్, ఖమ్మం జిల్లా ఆసుపత్రి నందు నర్సింగ్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న ఎన్. అంతోనమ్మ, పంచాయతీరాజ్ శాఖలో ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ నందు సేవక్ గా పనిచేస్తున్న మహమ్మద్ అబ్దుల్ గని, ముదిగొండ ఎంపీడీవో కార్యాలయంలో ఓఎస్ గా పనిచేస్తున్న మహమ్మద్ యూసఫ్, ఎన్కూరు ఎంపీడీవో గా పని చేస్తున్న ఎస్.రమేష్, మధిర ఎంపీపీ కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు, సత్తుపల్లి తహసిల్దార్ గా పని చేస్తున్న యోగేశ్వర రావు, ఎస్సీ అభివృద్ధి శాఖలోని సత్తుపల్లి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారిగా పని చేస్తున్న పి. లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ. సోమశేఖర శర్మ, గిరిజన శాఖలో ఉసిరికాయలపల్లి ఏహెచ్ఎస్ లో ఎస్ఏ పనిచేస్తున్న ఎస్. నాగేశ్వర్ రావు, తిరుమలాయపాలెంలో కుక్ గా పనిచేస్తున్న బానోత్ బాబి, పశు సంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ కే.వెంకట నారాయణ, సంక్షేమ శాఖలో సత్తుపల్లి సిడిపిఓగా పనిచేస్తున్న కనకదుర్గ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలలో మంచి మార్పు తీసుకుని వచ్చారని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, భోజనం, అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ పిల్లల తల్లి దండ్రులకు జవాబుదారీతనంతో ఉంటూ విప్లవాత్మకమైన మార్పు ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకొని వచ్చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ బాగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. పదవి విరమణ పొందుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూలి ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలోనే చదువుకొని అదే కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ గా తనకు జిల్లా కలెక్టర్లు సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. పదవి విరమణ పొందిన తర్వాత కూడా కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. పదవి విరమణ పొందుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సోమశేఖర శర్మ మాట్లాడుతూ,లి సాధారణ ఉపాధ్యాయునిగా తన కెరియర్ ప్రారంభించానని, జూనియర్, సీనియర్ లెక్చరర్ గా చేసి, జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేశానన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ పని చేయడం జరిగిందని, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, డిప్యూటేషన్ వంటివి పకడ్బందీగా చేపట్టామని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో విద్యాశాఖలో అనేక మంచి కార్యక్రమాలు తీసుకున్నామని, పేద విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా ప్రత్యేక ల్యాబ్స్ ఏర్పాటు, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు కిచెన్ గార్డెన్స్‌ల పెంపుదల, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచేందుకు జిల్లా అధికారులచే తనిఖీ చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పదవి విరమణ తర్వాత విద్యాశాఖకు అవసరమైనప్పుడు తన సహకారం అందజేస్తానని తెలిపారు. పదవి విరమణ పొందుతున్న సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వర్ రావు మాట్లాడుతూలి 1987లో మొదటిసారి ఉద్యోగంలో జాయిన్ అయ్యానని, 2008 లో రివార్డు తీసుకున్నానని అన్నారు. పదవి విరమణ పొందుతున్న వైరా ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ ఏ.శ్యామ్ లాల్ మాట్లాడుతూ,లి 1981 లో ఉద్యోగంలో చేరానని, 45 సంవత్సరాల సర్వీస్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగాకేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. డిసిహెచ్ఎస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సజావుగా పనులు జరిగాయని, ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిడి సోషల్ వెల్ఫర్ కె. సత్యనారాయణ, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తీసుకువచ్చి ముస్లింల హక్కులను కాల రాసిందనీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు (RPV. ఫౌండర్) సయ్యద్ సాధిక్ అలి ఆరోపించారు.. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశానుసారం మద్దతుగా తన నిరసనను తమ సంస్థ చేపట్టిందని అన్నారు.. ముస్లిం మైనార్టీల పట్ల వివక్షతను చూపుతూ ముస్లిం మైనార్టీలను విభజించి పాలించే నైజాన్ని కేంద్ర ప్రభుత్వం అనేక ఏళ్లుగా ప్రదర్శిస్తూ వస్తుందని ఆయన ఆరోపించారు..ముస్లింల ఐక్యతను చాటుతూ.. మనమంతా హమ్ సబ్ ఏక్ హై... అంటూ.. ముస్లిం యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి.. కేంద్రం తీసుకు వచ్చిన నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ కార్యక్రమాలకు మద్దతుగా ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్ ప్రాంతంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా శాంతి యుత నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లి పాదాల కింద స్వర్గం ఉందని ఖురాన్ గ్రంథం చెబుతుందని, ఇంటికి దీపం ఇల్లాలు అనే నానుడి వున్న నేపద్యంలో మాతృమూర్తికి సేవలు,



సతీమణి పట్ల బాధ్యతలే తెలియని భారత దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజల బాధలు ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. మతేతర రాజ్యంలో రేపుతూ..ప్రతినిత్యం మతాల మధ్య చిచ్చు పెడుతూ.. విద్వేషాలను రెచ్చగొడుతూ కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ.. రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ముస్లిం మైనార్టీల పట్ల చిన్నచూపు చూస్తూ.. పైశాచిక ఆనందం పొందుతుందన ఆయన ఆరోపించారు.. ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, నల్ల చట్టాల రద్దు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమైన తమ శాంతి మార్గ నిరసనను రాబోవు రోజుల్లో దేశ రాజధాని హస్తినలో గల జంతర్ మంతర్ ప్రాంతాన్ని ముట్టడించే వరకు విశ్రమించేది లేదని ఆయన హెచ్చరించారు.... వక్ఫ్ భూములు ఏ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవి కావని, భారతదేశానికి స్వాతంత్రానికి ముందు ఆనాటి రాజులు దేవుడు మాన్యాల కోసం పీర్ల చావిడి, దర్గా, మసీదు నిర్మాణాల కోసం దాతలు ఇచ్చిన భూములను లాక్కునే హక్కు కానీ, అందులో చైర్మన్, సభ్యుల పేర్ల ద్వారా పదవుల రంగ ప్రవేశం చేసే హక్కు కానీ ఏ ఒక్కరికి లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ ఆలోచనను విరమించుకోవాలని లోక్ సభ, రాజ్యసభలో అమలు జరిపిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త ఉద్యమాలను గాంధేయ మార్గంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.. తాను పిలుపునిస్తే తక్కువ ముస్లిం మైనార్టీ యువత స్వచ్ఛందంగా తరలి వచ్చారని, వారందరికీ తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 9 గంటలకు నల్ల చట్టానికి నిరసనగా తమ తమ నివాస, వాణిజ్య సముదాయాలు వద్ద 10 నిమిషాల పాటు విద్యుత్ లైట్లను ఆర్పుతూ.. తెలిపే నిరసనకు మద్దతుగా బుధవారం ఖమ్మంలోని ఆర్ పి వి రాష్ట్ర కార్యాలయం వద్ద భారీ మోటార్ సైకిల్ ర్యాలీని జరిగింది.. ముస్లిం మైనారిటీ యువత తమ కుడి చేతికి నల్ల బ్యాడ్జి ధరించి... మోటారు సైకిల్ ర్యాలీలో పాల్గొనగా ఈ ర్యాలిని సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు..ఈ ర్యాలీ ఖమ్మం నగరంలో వరంగల్ క్రాస్ రోడ్స్ ను%శీ%చి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలి కాల్వ ఒడ్డు, మయూరిసెంటర్ పాత ఎల్ ఐ సి మీదుగా జడ్పీ సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు, ప్ల కార్డులు చేతబూని వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం బాధ్యులు డాక్టర్ నజీర్.. రూరల్ మండలం నాయకులు హుస్సేన్ ఇబ్రహీం సోను యాకూబ్ పాషా కుమార్ ఆరిఫ్ తండా హుసేన్ అన్వర్ అబ్దుల్ షాహిద్ షరీఫ్ మోను కాసిం కాజల్ భాష మదర్, 59వ డివిజన్ ఆయేషా సిద్ధికి దానవాయిగూడెం నాయకులు రంజాన్ ఇబ్రహీం ఇష్తికార్ ఆసిఫ్ అఫ్సర్, నాయుడుపేట ప్రాంత నాయకులు ఇబ్రహీం ఖాన్ అబ్బాస్ సోందు అజార్ ఖాసిం, తిమ్మాపురం మండలం నాయకులు సయ్యద్ ద్ బషీర్ , అక్బర్, సుభాన్ , గౌస్మియా మీరా, సైదా మల్బార్ , బాబు, షబ్బీర్, మీరా, బాబా, సైఫ్, తదితరులు పాల్గొన్నారు..

# పహాల్గంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల కిరాతకదాడికి నిరసన

## డీకొండ శ్యామ్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భారత పర్యాటకులపై పహల్గాంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన కిరాతక దాడికి నిరసనగా ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాకిస్తాన్ చిత్రపటాలు పాకిస్తాన్ జాతీయ జెండాలను రోడ్డుపైన అతికించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం మాట్లాడుతూ నిరాయుదులైన భారత టూరిస్టులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మతం పేరుతో దాడి చేయటం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్యా అని, ఈ సంఘటనపై యావత్ భారతదేశం తీవ్ర దిగ్భ్రాంతికి గురైన విషయం మనందరికీ తెలిసిందేనని దీనిలో రాజకీయాల కతీతంగా ప్రాంతాలకతీతంగా కులాలకతీతంగా మతాలకతీతంగా భారతీయులంతా ఒక్క తాటిపై నిలిచి కేంద్ర ప్రభుత్వానికి భారత సైన్యానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు, భారతదేశ సైనిక చర్యలను చూసి పాకిస్తాన్ భయపడిపోతుందని, ఇప్పటికే భారత ప్రధానమంత్రి తీసుకున్నటువంటి నిర్ణయాలలో ప్రధానంగా సింధు జలాలను ఆపి పాకిస్తాన్ ను ఎడారిగా మార్చటం శుభపరిణామం అని, ఇప్పటికే పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంలో పూర్తిగా కోరుకుపోయి అప్పుల కుప్పగా మారిందని పాకిస్తాన్ వద్ద యుద్ధం చేయటానికి కూడా కనీసం సౌకర్యాలు లేవని అటువంటి పాకిస్తాన్ భారత్ గురించి ఇటువంటి చర్యలకు పాలుపడటం క్షమించరాన్ని నేరమని, పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి చంద్రశేఖర్, మారుతి వీరభద్ర ప్రసాద్, తాజ్మత్ భద్రం, ఆచంటి కోటేశ్వరరావు, శాసనాల సాయిరాం, వెగ్గలం జగదీష్, మన్యం నాగమణి, ఊరకొండ ఖాదర్, స్వర్ణ, పీవీ చంద్రశేఖర్, సునీల్, తదితరులు

# డ్రంకన్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్

## ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల నగరంలో చేపట్టిన వాహనాల తనిఖీలలో డ్రంకెన్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో పట్టుబడుతునట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపి ఏదైనా జరగరానిది జరిగితే ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఎలా బాధపడతారో తెలిపేలా సిద్ధం చేసిన వీడియోలను స్క్రీన్ పై చూపిస్తున్నామని తెలిపారు. పిల్లలు అనాథలుగా మారడం, యాక్సిడెంట్స్ జరిగితే కుటుంబాలు వీధిపాలు కావడం వంటి వీడియోలు చూపడంతో పాటు తల్లిదండ్రులకు సైతం కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపారు. చివరకు మళ్లీ డ్రంకెన్ డ్రైవ్ చేయబోమని వాళ్లతో ప్రమాణం చేయిస్తున్నామని, కౌన్సెలింగ్ తర్వాత వాళ్లను కోర్టులో ప్రొడ్యూస్ చేస్తున్నట్లు తెలిపారు. న్యాయస్థానం జరిమానా విధిస్తున్నారని తరచూ.. తప్పు చేస్తే జైలు శిక్ష కూడా విధిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నగరంతో ప్రతిరోజు డ్రంకెన్ డ్రైవ్స్ తనిఖీలు చేపడుతునట్లు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి, కోర్టుకు సబ్మిట్ చేస్తున్నాం. తరచూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీఏ ఆఫీసర్లకు లెటర్ పెడుతున్నామని తెలిపారు. కాగా డ్రంకెన్ డ్రైవింగ్ కేసులలో పట్టుబడి శిక్ష ఖరారైన వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, వీసాలు, పాసుపోర్టు అంశాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా తాగి పట్టుబడితే ఫ్యామిలీ మెంబర్స్ ముందే వాళ్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని, తాగి డ్రైవ్ చేసే వారిలో మార్పు తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. వారానికి రెండు సార్లు ఇలా కౌన్సెలింగ్ ఇస్తున్నామని అన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోళ్లు జరగాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, ధాన్య కొనుగోళ్లపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కొనుగోలు వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటివరకు 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని,హా ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు.హా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని, ఖచ్చితంగా రైతులు తూర్పార పట్టి ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని అన్నారు. తహశీల్దార్లు రోజు కనీసం ఒక ధాన్య కొనుగోలు కేంద్ర సందర్శన చేయాలని, కొనుగోలు కేంద్రంలో ఎంత మేర ధాన్యం కొన్నది, ఎంత మేర మిల్లులకు తరలించింది, గన్ని బ్యాగులు ఎన్ని తీసుకున్నది, ఎన్ని గన్ని బ్యాగులు వాడింది, ఇంకా గన్ని బ్యాగులు అవసరం తదితర వివరాలన్నీ తెలుసుకొని, లోతుపాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే స్థానికంగా పరిష్కరించాలని, స్థానికంగా పరిష్కారం చేయలేకపోతే వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, డిసిఓ గంగాధర్, కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, తహశీల్దార్లు, ఏపీఎం లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో ఉన్న 23 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. సర్వే నెంబర్ సమస్యలు, విస్తీర్ణ సమస్యలు, సాదా బైనామ దరఖాస్తులు మొదలగు వివిధ రకాల భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు, భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ నరసింహా రావు, ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలలో తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రభంజనం



**కల్లూరు, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** బుధవారం విడుదలైనటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కల్లూరు,తల్లాడ మండల స్థాయి మొదటి మరియు రెండవ ర్యాంకులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ఈ విజయం తమ విద్యార్థులది విద్యార్థుల తల్లిదండ్రులది ఉపాధ్యాయ బృందానిదని పాఠశాల వైస్ చైర్మన్ పసుమర్తి చందర్రావు తెలియజేశారు. మండల స్థాయి ర్యాంకులతో పాటుగా 500 కు పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 23 మంది. 100% ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించారు. అందుకు విద్యార్థులను ఉపాధ్యాయుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ షేక్ జాన్మియా,వైస్ చైర్మన్ పసుమర్తి చందర్రావు, కరస్పాండెంట్ రంజిత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కేశవరావు, పాఠశాల యాజమాన్యం ఎండి అయూబ్,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ కాంగ్రెస్ ఓబిసి మీటింగ్‌లో పాల్గొన్న రాష్ట్ర చైర్మన్, వైస్ చైర్మన్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఇందిరా భవనంలో మంగళవారం ఓబీసీల రిజర్వేషన్, బీసీల రిజర్వేషన్ పై ఆల్ ఇండియా జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీ నేషనల్ కేంద్ర కార్యాలయంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ ఓ బి సి చైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ హారిక నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఓబీసీల, బీసీల రిజర్వేషన్లు అన్ని రంగాల్లో రావలసిన వాటాలు ,హక్కులపై ఉన్న బీసీల రిజర్వేషన్లు అన్ని విధాల ఉపయోగించుకోవాలని అందుకు అనుగుణంగా ఓబీసీలను అందరిని ఏకం చేసి ఒకే తాటిపై ముందుకు నడుస్తామని అన్ని బీసీ సంఘాలును కలుపుకుని మరింత పటిష్టంగా సాధిస్తామని రాష్ట్ర చైర్మన్,వైస్ చైర్మన్లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల ప్రతినిధులు, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో లక్ష్య టాలెంట్ స్కూల్ ప్రభంజనం

### వరుసగా ఏడవసారి 100 శాతం ఉత్తీర్ణత

**పెనుబల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** బుధవారం విడుదలైనటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో ర్యాంకులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఈ విజయం తమ విద్యార్థులది, విద్యార్థుల తల్లిదండ్రులది, ఉపాధ్యాయ బృందానిదని పాఠశాల కరస్పాండెంట్ పలగాని ఈశ్వర్ తెలియజేశారు. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 38 మంది ఉత్తీర్ణత సాధించారు. బొర్రా క్రాంతి చరిత 578/600 (తండ్రి సాంబశివరావు), గుంజ భాను ప్రకాష్ 578/600 (తండ్రి వైకుంఠ రావు), స్థానిక హిమబిందు 576/600(తండ్రి బీరప్ప), మట్ట సందీప్ కుమార్ 575/600 (తండ్రి మారేశ్వర రావు) మార్కులు సాధించారు. వరుసగా ఏడవ సారి 100 శాతం ఉత్తీర్ణత రావడం ఎంతో గర్వకారణంగా ఉందని ఈశ్వర్ తెలిపారు. మండల స్థాయి ర్యాంకులతో పాటుగా 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 28 మంది, 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించారు. అందుకు విద్యార్థులను ఉపాధ్యాయుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పలగాని ఈశ్వర్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.


బొర్రా క్రాంతి చరిత
578/600


గుంజ భాను ప్రకాష్
578


స్థానిక హిమబిందు
576


మట్ట సందీప్ కుమార్
575

# ఎస్ఎస్సి ఫలితాల్లో త్రివేణి హవా

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక నేటి టి ఎస్ ఎస్ ఎస్ సి ఎస్ ఎస్ సి - 25 ఫలితాలలో త్రివేణి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రగతిఫలాల తెలంగాణలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విడుదలైన పదవతరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుంది. మ్రోగించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు పత్రికకు ఓ ప్రకటనను విడుదల చేశారు. త్రివేణి అన్ని బ్రాంచీలలో గల తమ విద్యార్థులు ఎస్ఎస్ సి లో 600మార్కులకుగానూ 593 మార్కులు సాధించి టాప్ ప్లేస్లో నిలిచారని తెలిపారు. అలాగే వరుసగా 593, 590,587,587,587, 586, 586, 586,586, 584, 583,583, 583, 582, 582, 581, 581, 581, 581, 580, 580, 580,.. వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది త్రివేణి. 570మార్కులకు పైగా 61మంది విద్యార్థులు, 550మార్కులకు పైగా 200మంది, 500లకు పైగా మార్కులను 686మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. గతంలో గ్రేడుల విధానంలోనైనా, నేడు మార్కులు గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. అలాగే అత్యధిక బ్రాంచీలలో 100% పాస్పర్సంటేజ్తో మరోసారి తెలంగాణ నెం.1గా త్రివేణి నిలిచిందని తెలిపారు. ఇన్ని విజయాలకు కారణం మారే తరానికి, మారే విద్యావిధానాలకు అనుగుణంగానూ, నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాప్రణాళికలను రూపొందించి తదనుగుణంగా




విద్యనందిస్తున్నామని తెలిపారు. అలాగే తమ విద్యాసంస్థలో అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఎస్ఎస్సి లో టాప్గ్రేడ్ల సాధనకే పరిమితంకాక, ఐఐటీ, నీట్, జసో జేఎస్ఓ,ఎన్ టి ఎస్ ఈ , ఒలింపిడ్ విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని, వారి ఉజ్వల భవితకు నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. ఈ విజయాలు హైదరాబాద్, ఖమ్మం మరియు కొత్తగూడెంలలో గల తమ బ్రాంచీల నుండి సాధించామని ఈ సందర్భంగా %బూజ% లో విజయం సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, బోధన, బోధనేతర సిబ్బందికి తమ శుభాభినందనలను తెలిపారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించిన కాకరవాయి సర్కార్ పాఠశాల

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా కాకరవాయి పదో తరగతి ఫలితాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. కాకరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాలలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థుల్లో బానోత్ వినోద్ కుమార్ 498 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, పత్తి గణేష్ 485 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ మధు మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల, నిరంతర కృషి ఫలితంగానే ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధ్యమయ్యాయన్నారు. మండలంలోని పూర్తిస్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులను, వారికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.




కాకరవాయి జెడ్పీహెచ్ఎస్ నుంచి మొత్తం 23 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం

### కాంగ్రెస్ కమిటీలనే ఇందిరమ్మ కమిటీలు గా మార్చారు

### ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి నిజమైన లబ్దిదారులను గుర్తించాలి

### ఇండ్లు రాని లబ్దిదారులు బచ్చోడు గ్రామ పంచాయితీకి తాళం వేసి నిరసన

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం జరిగిందని తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ ప్రజలు బుధవారం గ్రామపంచాయతీకి తాళం వేసి ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. బచ్చోడు గ్రామ ప్రజలు మాట్లాడుతూ కాంగ్రెస్ కమిటీలను ఇందిరమ్మ కమిటీలుగా మార్చారు. కాంగ్రెస్ నాయకులు మా పార్టీ వాళ్లకే ఇస్తామంటున్నారు కాంగ్రెస్ నాయకులు చెప్పిన వాళ్ళకే ఇల్లు ఇస్తారా... పారదర్శకంగా సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఇందిరమ్మ కమిటీలని రద్దు చేయాలని, ఎక్కువ శాతం ఇల్లు లేని యస్సీ దళితులకే తక్కువ ఇల్లు కేటాయించారని, పూరి గుడిసెలో ఉన్న వాళ్ళు అర్హులు కానప్పుడు ఇల్లు ఉండి, వ్యవసాయ భూమి ఉన్న వాళ్లు అర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజా పాలన అంటూ రాజకీయ నాయకుల పాలన నడుస్తుందని, ఇకనైనా ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి నిజమైన అర్హులకు ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆందోళన చేశారు.



# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

### బేబీ స్వర్ణకుమారి, గౌడ కులస్తులు పొంగులేటికి వినతి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో విద్యుత్ నిర్మాణం కొరకు ఆ గ్రామ గౌడ కులస్తులు,యాదవ సంఘం నాయకులు గుండెబోయిన ముత్తయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి మద్దినేని బేబీ స్వర్ణకుమారితో కలిసి సమస్యను రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి విద్యుత్ డిపార్ట్మెంట్ ఏడికి సింగిల్ పేస్ విద్యుత్ ను దేవాలయానికి ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశాలు జారి చేశారు. అలాగే కాకరవాయి గ్రామంలోని సమస్యలపై ఆయనకు విన్నవించారు. సమస్యలను అతి త్వరలోనే చక్క దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ డైరెక్టర్ ఉప్పు నూతలనాగేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు గుండెబోయిన ముత్తయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదం హరి హర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి పథకం ఉద్యోగులు సమస్యలను పరిష్కరించండి

### ఎంపీవోకి వినతి చేసిన ఉపాధి హామి ఉద్యోగులు

**కూసుమంచి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధిహామి పథకం అధికారులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కూసుమంచి మండలంలో పనిచేస్తున్న ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు కోరారు. బుధవారం కూసుమంచి ఎంపీవో రామ చంద్రయ్యకి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించటం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత 2006 సంవత్సరం నుండి 20 సంవత్సరాలుగా మండల పరిషత్ పరిధిలో ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులను కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మా వంతుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను, మా సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం సరైనా సమయంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. కావున ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నెరవేరుస్తూ మా న్యాయమైన సమస్యను పరిష్కరించడంతోపాటు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అప్పారావు, ఈ సి కరుణ, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, భవాని, రవికాంత్, కంప్యూటర్ ఆపరేటర్స్ నరసింహారావు, తులసీ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష ఫలితాలలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ముందంజ

### ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 95.5% శాతంతో ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల పిల్లలు అగ్రస్థానంలో నిలిచారు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం పరిధిలోని సుబ్లేడు సోషల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలలో విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో మండలంలోనె అగ్రస్థానంలో నిలిచి తమ సత్తాను చాటినారు 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 64 మంది ఉత్తీర్ణులైయ్యారు. 95.5% తో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు సుధీర్ 540/600, తేజావత్ వేణు 510/600, అజ్మీరా శ్రీహరి 506/600, పదావత్ విగ్నేష్ 501/600, మార్కులు సాధించి మేమేమీ తక్కువ కాదంటూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించి సోషల్ వెల్ఫేర్ సంక్షేమ గురుకుల పాఠశాలల ఉన్నతిని అగ్రస్థానంలో నిలబెట్టినారు. ప్రిన్సిపల్ వి భాస్కరరావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు,, బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. 10వ తరగతి పరీక్షలలో అగ్రస్థానంలో నిలిచి ప్రభుత్వ పాఠశాలల యొక్క గౌరవాన్ని కీర్తిని పెంపొందించి భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలు కూడా అగ్రస్థానంలో నిలుస్తున్నారని చూపటానికి ఈ పదవ తరగతి పరీక్షలు ఎంతో దోహదపడుతున్నాయని ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు అందుకే ప్రజలు గమనించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో పిల్లలను చేర్పించి ఉత్తమ విద్యను అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులు కోరుచున్నారు.









# 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అరుణోదయ ప్రభంజనం...

### 571/600 సాధించిన శ్వేత చంద్ర 100 శాతం ఉత్తీర్ణత...

**పెనుబల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో యారనూక శ్వేత చంద్ర 571 (తండ్రి వెంకటేశ్వరరావు), దొంతు దేవిశ్రీ గౌడ్ 554(తండ్రి వెంకటేశ్వరరావు), దొంతు గౌరీ శ్రీ నందిని 549 (తండ్రి వెంకట కృష్ణారావు లు ఉన్నారు. 64 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారు. 42 మంది విద్యార్థులకు 500 పై మార్కులు, 19 మంది విద్యార్థులకు 450 పై మార్కులు, ఇద్దరికి 400 పైన, ఒక విద్యార్థికి 384 మార్కులు సాధించడం జరిగిందని, ఈ ఫలితాల పై పాఠశాల కరస్పాండెంట్లు బోడపట్ల శంకర్, వాంకుడోత్ శ్రీను నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ, ఉపాధ్యాయులు నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఉత్తమ ఫలితాలు సాధించామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క సహకారం తమ స్కూలుపై ఇలాగే కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాటలు వేస్తామని తెలిపారు.



# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఎం. దానయ్య ఎస్ ఐ పిసిఆర్ ఖమ్మం. కే.నాగరాజు ఏ ఎస్ ఐ ఖమ్మం త్రీ టౌన్ పిఎస్. జే. కాంచన దేవి, ఎల్ జి ఎస్ సీపీ కార్యాలయం ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్ ఐ కామరాజు,పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

